TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 159 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.03.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

# కొందరి కడుపుల్లో విషం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: 'మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపుల్లో దాగి ఉన్న విషం అత్యంత ప్రమాదకరం. ఎందుకు విషం కక్కుతున్నారు. వారి కండ్లల్లోనూ విషముంది. వాటితో చూస్తే ఖతమే. దానిని కప్పిపుచ్చుకోవడానికి కండ్లద్దాలు పెట్టుకుంటున్నారు. వివరాలు చెబుతుంటే కోపం ఎందుకు వస్తుంది? మీ సభ్యులైన అంబర్‌పేట్, ఉప్పల్ ఎమ్మెల్యేలు సహకరిస్తమంటున్నారు. వారిని చూసైనా బుద్ధి తెచ్చుకోండి. అసలు మీరు మూసీ ప్రక్షాళన చేయాలంటున్నారా? వద్దంటున్నారా? చెప్పండి. వాళ్లకు చేయొద్దని ఉంది. అంబర్‌పేట శ్మశానవాటిక నుంచి మృతదేహాలు కొట్టుకొస్తుంటే, కంపెనీల కాలుష్యం వస్తుంటే దాని మధ్యే పేదలు ఎల్లకాలం నివసించాలా? ఇది మీకు పట్టదా? కాంట్రాక్టులు ఇచ్చుడు..కమీషన్లు కొట్టుడు..ఫామ్‌హౌజ్‌లలో పోయి పండేటోళ్లకు నా గురించి మాట్లాడే అర్హత లేదు. మేం 80 వేల పుస్తకాలు చదవలేదు. డీపీఆర్ పూర్తయ్యాక మూసీ ప్రక్షాళనపై సభలో చర్చిస్తాం. అందరి అభిప్రాయాలు తీసుకుంటార. హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల పరిధిలోని ఎమ్మెల్యేలతో మాట్లాడుతాం.

ఇలా అందరి అభిప్రాయాలను తీసుకునే ముందుకెళ్తాం' అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చెప్పారు. 'గుజరాత్‌లో సబర్మతీ రివర్ ఫ్రంట్‌కోసం అక్కడి బీజేపీ ప్రభుత్వం 60 వేల కుటుంబాలను తరలించింది. యూపీలో గంగా ప్రక్షాళన చేపట్టారు. ఇప్పుడు ఢిల్లీలో యమునా నది ప్రక్షాళన కోసం పని మొదలుపెట్టారు. గుజరాత్, యూపీ, ఢిల్లీలో కాంగ్రెస్ ఏమైనా అడ్డుకున్నదా? బీజేపీ వాళ్లు ఇక్కడ ఎందుకు అడ్డుకుంటున్నారు?' అని సీఎం ప్రశ్నించారు. రెండు రోజుల విరామం అనంతరం శీతాకాల సమావేశాలు పున:ప్రారంభం అయ్యాయి. ఉదయం 10 గంటలకు ప్రశ్నోత్తరాలను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మూసీ నది పునరుజ్జీవంపై బీఆర్ఎస్ పక్ష ఉపనేత హరీశ్‌రావు, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ, సభ్యులు బాలూనాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, దానం నాగేందర్, శంకర్, కాలేరు వెంకటేశ్, రామ్మోహన్‌రెడ్డి, పాయల్ శంకర్ మాట్లాడారు. వారికి శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమాధానం ఇచ్చే క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని మాట్లాడారు.

మూసా, ఈసా నదుల సంగమం వద్ద మహాత్మా గాంధీ అస్థికలు కలిపిన చోట బాపూఘాట్ నిర్మించారనీ, కాకతీయుల నుంచి నిజాం నవాబుల వరకు సాగు, తాగు నీటి అవసరాలతో పాటు పారిశ్రామిక, పర్యాటక అభివృద్ధికి అనుగుణంగా ప్రాజెక్టులు కట్టారని గుర్తుచేశారు. హైదరాబాద్ నగరానికి శాశ్వత వరద సమస్య పరిష్కారానికి నిజాం సర్కారు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించిందని తెలిపారు. అవి ఇప్పటికీ హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని చెప్పారు. ఆ గర్భ శ్రీమంతుల ఫామ్‌హౌజ్‌ల డ్రయినేజీని ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్‌లలో కలుపుతుంటే ఉక్కుపాదం మోపి అడ్డుకున్నామన్నారు. తనను రియల్ ఎస్టేట్ బ్రోకరని, ఇంకా ఏదేదో అని విమర్శలు చేస్తున్నా పట్టించుకోకుండా ముందుకెళ్తున్నామని చెప్పారు. రియల్ ఎస్టేట్ కూడా ఒక ఇండస్ట్రీ అనీ, దానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీనిచ్చారు. ప్రపంచస్థాయి నగరాలన్నీ నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకుంటున్నాయనీ, లండన్ థేమ్స్ రివర్, న్యూయార్క్, జపాన్, సౌత్ కొరియా, సింగపూర్ పర్యటనల్లో తమకు ఇదే అర్థమైందని తెలిపారు.

మూసీ కాలుష్యం కారణంగా నల్లగొండ జిల్లా ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారని సీఎం అన్నారు. ఒకప్పుడు అదే నీళ్లు తాగిన అక్కడి ప్రజలు ప్రస్తుతం కంపెనీల కలుషితాల నుంచి జంతువుల కళేబరాలు కలిసి వచ్చే నీళ్లతో అనారోగ్యాల పాలవుతున్నారనీ, మూసీ పరీవాహక ప్రాంతంలో పండే పంటలు, కూరగాయలు తిన్న మహిళలు గర్భం దాల్చలేకపోతున్నారని వైద్యుల నివేదికలు ఎత్తిచూపుతున్నాయని వివరించారు. మూసీని ప్రక్షాళన చేయాలని నల్లగొండ జిల్లా ప్రజలు తమను వేడుకున్నారన్నారు. ఆ జిల్లా ప్రజల మాటలను విన్నాక, ప్రపంచ నగరాలను చూశాక మూసీలో శుద్ధమైన నీటిని ప్రవహింపజేయాలనే నిర్ణయానికి వచ్చామన్నారు. కన్సల్టెన్సీలను నియమించుకుని మూసీ ప్రక్షాళనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పామనీ, ఈసా, మూసా కలిసే బాపూఘాట్ వద్ద వీ షేప్‌లో గాంధీ సరోవర్‌ను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. గోదావరి జలాలను తరలించి మూసీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనుకుంటున్నామని తెలిపారు.

అక్కడ నుంచి 20 టీఎంసీలను తరలించి అందులో 15 టీఎంసీలు నగర అవసరాలకు, మిగతా ఐదు టీఎంసీలను మూసీలో నిరంతరం ప్రవహింపజేసేందుకు వాడుతామని వివరించారు. గాంధీ సరోవర్‌కు మార్చి 31 లోగా అంచనాలు సిద్ధం చేసి టెండర్లు వేసి అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు రూ.4 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు అంగీకరించిందనీ, గాంధీ సరోవర్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతి కూడా లభించిందని తెలిపారు. 200 ఎకరాలను అడగ్గా ఇప్పటికే రక్షణ శాఖకు చెందిన 55 ఎకరాలను కేంద్రం ఇచ్చిందనీ, మిగతాది కూడా ఇచ్చేందుకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సూత్రపాయ అంగీకారం తెలిపారని చెప్పారు. గత పాలకుల మాదిరిగా కేసుల నుంచి తప్పించుకోవడానికి కేంద్రంతో సఖ్యతగా ఉండట్లేదనీ, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతతో మెలుగుతున్నామని స్పష్టం చేశారు. తమది హిడెన్ ఎజెండా కాదనీ, అభివృద్ధి ఎజెండా అని తెలిపారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని భావిస్తున్నామని తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలో నైట్ ఎకానమీని అభివృద్ధి చేస్తామన్నారు.

**అనారోగ్యం బారిన మూసీ పరివాహక ప్రజలు**

పాతబస్తీని తామెప్పుడూ నిర్లక్ష్యం చేయలేదనీ, ఓల్డ్‌సిటీ ఒరిజినల్ సిటీ అని సీఎం నొక్కి చెప్పారు. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు సైబరాబాద్ సిటీకి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే పునాది వేసిందని చెప్పారు. రాబోయే 20 ఏండ్లలో పట్టణీకరణ 75శాతానికి పెరుగుతుందన్నారు. మూసీ ప్రక్షాళన చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా కోరుతున్నారని చెప్పారు. మూసీ పరీవాహక ప్రాంత పేదలకు మెరుగైన వసతులు కల్పిస్తామంటే వాళ్లు అలాగే ఉండాలన్నట్లుగా విపక్షం ప్రవర్తిస్తున్నదని విమర్శించారు. మంచిరేవుల దగ్గర మూసీ పరివాహకంలో ఉన్న పురాతన శివాలయాన్ని అభివృద్ధి చేస్తామనీ, అట్లాగే మూసీ పరివాహక ప్రాంతంలో గురుద్వార్, మసీదు, చర్చిలను నిర్మించి మత సామరస్యాన్ని చాటబోతున్నామని తెలిపారు.

డీపీఆర్ సిద్ధమయ్యాక ఎమ్మెల్యేలందరికీ పవర్ పాయింట్ ప్రజెంటేషసన్ ఇచ్చి అందరి సలహాలు, సూచనలు తీసుకుంటామని చెప్పారు. గ్రేటర్ ఎమ్మెల్యేలంతా తమ నియోజకవర్గాల్లో ఏం అభివృద్ధి కావాలో చెప్పాలన్నారు. మూసీ పరివాహక ప్రాంతం నుంచి తరలించే పేదలకు బ్రహ్మాండమైన కాలనీలు నిర్మిస్తామనీ, మెరుగైన వసతులు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీనిచ్చారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనే తమ సంకల్పానికి సహకరించాలని ప్రజలను కోరారు. ప్రతిపక్ష నేతలు కడుపుల్లో విషం పెట్టుకుని మాట్లాడొద్దని చురకలు అంటించారు. బహుషా వారి మనస్సులు బాగు కావాలంటే వికారాబాద్ అడవుల్లో కొంత కాలం విడిచిపెడితే బాగుంటుందేమో అని వ్యాఖ్యానించారు.

# మూసీ కంటే సీఎం మాటల కంపే ఎక్కువ



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మూసీ కంపు కంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటల కంపే ఎక్కువగా ఉన్నదని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మూసీ ప్రక్షాళన కాదనీ, ముందు సీఎం నోరు ప్రక్షాళన చేసుకోవాలని ఆయన హితవు పలికారు. అసెంబ్లీలో స్పీకర్ ఏకపక్ష వైఖరి, ప్రభుత్వ అప్రజాస్వామిక ధోరణికి నిరసనగా ఈ దఫా అసెంబ్లీ సమావేశాలను బీఆర్ఎస్ పార్టీ బహిష్కరిస్తోందని ప్రకటించారు. శుక్రవారం స్పీకర్ ఏకపక్షంగా సభను నడుపుతున్న తీరుకు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అప్రజాస్వామిక, అసభ్యకర ప్రవర్తనకు తీరుకు నిరసనగా అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేసి వెళ్లిపోయారు. గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ శాసనసభ నడుస్తున్న తీరు ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా విరుద్ధంగా ఉందన్నారు. బీఏసీ సమావేశానికి తమను గంటన్నర సేపు ఆపి అవమానించారని చెప్పారు. సభను ఏడు రోజుల పాటు నడపాలనీ, ఆ తర్వాత మళ్లీ సమావేశమై తదుపరి షెడ్యూల్ నిర్ణయించాలని స్పష్టంగా అనుకున్నామని గుర్తు చేశారు. కానీ సభలో ప్రవేశపెట్టిన మినిట్స్‌లో మాత్రం సభ ఎన్ని రోజులు నడపాలనేది స్పీకర్ నిర్ణయానికే వదిలేస్తున్నామని తప్పుడు సమాచారం పొందుపరిచారని వివరించారు. స్పీకర్ సభను కస్టోడియన్‌లా కాకుండా, ఏకపక్షంగా నడుపుతున్నారని అన్నారు.

**మోడీని రాహుల్ విమర్శించడం లేదా?**

అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షంగా తమ బాధ్యత అని హరీశ్‌రావు చెప్పారు. ప్రశ్నోత్తరాల్లో 10 ప్రశ్నలుంటే, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తమ మైక్ కట్ చేశారని అన్నారు. పార్లమెంట్‌లో ప్రధాని మోడీని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించడంలేదా? ఇక్కడ తాము సీఎంను ప్రశ్నిస్తే మైక్ ఎందుకు ఆపేస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని విమర్శించొద్దని స్పీకర్ తమకు చెప్పడం ఎక్కడి పద్ధతని అడిగారు. ప్రతిపక్షం మాట్లాడకూడదంటే అసలు సభ ఎందుకనీ, తమను ఎందుకు పిలిచినట్టని అన్నారు. సభలో సీఎం రేవంత్‌రెడ్డి బాడీ షేమింగ్ చేస్తూ మాట్లాడుతున్నారనీ, ముఖ్యమంత్రిలా కాకుండా వీధిరౌడీలా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. అసెంబ్లీని సీఎల్పీ సమావేశంలా, గాంధీభవన్‌లాగా మార్చేశారని విమర్శించారు.

సభలో తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా బయట మాట్లాడినట్టే సొల్లు వాగుడు వాగుతున్నారని అన్నారు. కేసీఆర్ గురించి అడ్డగోలుగా మాట్లాడటం సరైంది కాదన్నారు. కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి వాడిన భాషను తీవ్రంగా ఖండించారు. మూసీ ప్రక్షాళనకు గోదావరి జలాలను మల్లన్న సాగర్ నుంచి తెస్తున్నారా?అని అడిగితే దానికి సమాధానం చెప్పలేదన్నారు. రాహుల్ గాంధీ దేశంలో రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరుగుతుంటే రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. అవినీతికి అధికారికంగా రేట్లు పెట్టి మరీ పెంచిన రేవంత్ రెడ్డికి తమ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. సభలో సభ్యులందరికీ సమాన హక్కులు కల్పించాల్సిన స్పీకర్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

**నేడు తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కృష్ణా, గోదావరి నదీ జలాలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్టు హరీశ్‌రావు చెప్పారు. నీటిపారుదల శాఖ మంత్రి ఈనెల ఒకటిన ప్రజాభవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ హయాంలో తీసుకున్న నిర్ణయాలు, ప్రాజెక్టుల నిర్మాణం, సాగునీటి రంగంలో వచ్చిన మార్పులు, పెరిగిన ఆయకట్టు, వ్యవసాయ పురోగతి,

ఆహార ధాన్యాల దిగుబడి పెంపు వంటి వివరాలను ప్రజల ముందు ఉంచనున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్యం గురించి ప్రస్తావించనున్నారు.

# తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం..

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేందుకు తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ పరీక్షల హాల్‌టికెట్లను విద్యార్థుల తల్లిదండ్రుల వాట్సాప్‌కి పంపనున్నట్టు ఇంటర్ బోర్డు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో 45 రోజుల నుంచి రెండు నెలల ముందే తల్లిదండ్రుల వాట్సప్‌నకు వారి పిల్లల హాల్‌టికెట్లను పంపనున్నారు. తద్వారా హాల్ టికెట్‌లో తప్పొప్పులను ముందే గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

విద్యార్థుల తల్లి తండ్రులు హాల్‌టికెట్‌లో ముద్రించిన వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏమైనా తప్పులు ఉంటే సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌కి సమాచారం ఇవ్వాలని ఇంటర్ బోర్డ్ ఓ ప్రకటనలో తెలిపింది. హాల్‌టికెట్ నంబర్, పరీక్షా కేంద్రం చిరునామాతో పాటు ఏ రోజు ఏ పరీక్ష జరుగుతుందో తల్లిదండ్రులకు తెలియజెప్పడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. అధిక శాతం తల్లిదండ్రుల వద్ద స్మార్ట్ ఫోన్ ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

# హనీ ట్రాప్ లో శేఖర్ ట్రాప్..!?

**ఎప్పుడు సమాజ సేవలో ఉండే శేఖర్ పై కుట్ర జరిగిందా..!**

**పాత రాజకీయ కారణాలే కారణమా..!**

**రాజకీయ ఎదుగుదలే కారణమా..!**

**పోలీసులపై చట్టం పై మాకు పూర్తి నమ్మకం ఉంది.పలు సంఘాల నేతలు.**

కోరుట్ల అమృత్ తెలంగాణ జనవరి 02: నియోజకవర్గంలో గత కొద్దిరోజులుగా హాట్ టాపిగ్గా మారిన హనీ ట్రాప్ లో బట్టు రాజశేఖర్ ట్రాప్ అయ్యాడ అని పలు సంఘాల నేతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు, ఎప్పుడు సమాజ సేవలో ఉండే రాజశేఖర్ కు ఇలా జరగడం ఆశ్చర్యం, అనుమానం కలుగుతుందని అన్నారు.శేఖర్ గతంలో అంబేద్కర్ మండల అధ్యక్షుడుగా,యువజన సంఘాల అధ్యక్షుడిగా వ్యవహరించాడు మండలం మాల సంఘాల గౌరవ అధ్యక్షుడిగా, గ్రామ ఉ పసర్పంచిగా ప్రజా సేవలో ముందు ఉండేవాడు,15 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎటువంటి మచ్చ లేకుండా ప్రజా సేవ చేశాడు,ఆపదలో ఉన్న వారికి అండగా ఉండి సహాయం అందించాడు, ప్రతి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా ముందుండి అందరికీ సహాయం చేస్తూ ఉండేటటువంటి శేఖర్ ఎప్పుడూ ఎవరికీ హాని చేసే ఆలోచన కూడా ఉండేది కాదని అన్నారు, ఎప్పుడు ప్రజాసేవలో ఉండే వ్యక్తిపై కావాలని పాత రాజకీయాల కక్షల కారనాల వల్ల ఇందులో ఇరికించారని అనుమానాలున్నాయి,పదవులను పలుకుబడిని ఉపయోగించి వ్యక్తిగత జీవితాలతో రాజకీయం చేయడం సరైనది కాదని మేము భావిస్తున్నామని అన్నారు, పోలీసులపై చట్టంపై కోర్టులపై మాకు పూర్తి నమ్మకం ఉందనీ, ఏప్పటికైనా న్యాయం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుగుతున్న క్రమంలో ఇలాంటి సంఘటన



దురదృష్ట కరం,ఏది ఏమైనప్పటికీ సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నాం అని ఇబ్రహీంపట్నం మండల యువజన సంఘం అధ్యక్షులు కారం ఇంద్రయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రాకేష్ ,గంగాధర్, విపుల్ ,శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు

# నదీ జలాలపై కేసీఆర్ మాట్లాడాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: నదీ జలాల అంశంపై అసెంబ్లీలో బీఆర్ఎస్ పక్షానా ఆ పార్టీ అధినేత కేసీఆర్ మాట్లాడితేనే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్‌లో బబుల్ షటర్ హరీశ్‌రావును డిప్యూటీ ఫ్లోర్ లీడర్ చేశారనీ, జలాలపై ఆయన చేత మాట్లాడిస్తే అంతా మ్యాచ్ ఫిక్సింగ్ అవుతుందని హెచ్చరించారు. ఇప్పటికే హరీశ్‌రావు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారని ఆమె ఆరోపించారు. పాలమూరు ప్రాజెక్టులో ప్యాకేజ్‌ను హరీశ్‌రావు అమ్ముకున్నారని ఆరోపించారు. తన తండ్రి కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని ఆమె ఆకాంక్షించారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే బీఆర్ఎస్‌ను ఆ దేవుడు కూడా కాపాడలేడని వ్యాఖ్యానించారు. గతేడాది సెప్టెంబర్ 3న కవిత తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినప్పటికీ ఆ రాజీనామాను శాసనమండలి చైర్మెన్ ఇప్పటికీ ఆమోదించలేదు.




ఈ నేపథ్యంలో శుక్రవారం కవిత శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో భేటీ అయ్యారు. తాను రాజీనామా చేసేందుకు దారి తీసిన కారణాలను చెప్పుకునేందుకు కౌన్సిల్ లో తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం ఆమె మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ తన కోరికను మన్నించి జనవరి 5 లేదా 6వ తేదీల్లో ఒక రోజు హౌస్‌లో మాట్లాడేందుకు అవకాశం కల్పిస్తానని చైర్మెన్ మాటిచ్చినట్టు తెలిపారు. తన రాజీనామాను ఆమోదించాలని చైర్మెన్‌ను కోరినట్టు స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి తన భాషను మార్చుకోవాలని కవిత సూచించారు. ప్రతిపక్ష నాయకులను తీవ్రవాదులతో పోల్చుతారా? అంటూ ప్రశ్నించారు. 12 సంవత్సరాల్లో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో ఒక్క ఎకరానికి కూడా నీళ్లు పారలేదని స్పష్టం చేశారు. జూరాల నుంచి శ్రీశైలంకు ఇన్‌టేక్ పాయింట్ ఎందుకు మార్చారో కేసీఆర్ మాత్రమే చెప్పగలరన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న మాటలు ఆయన స్థాయికి తగ్గట్టుగా లేవని తప్పుపట్టారు.

ముఖ్యమంత్రి తన తండ్రి కేసీఆర్‌పై చేసిన విమర్శలకు తన రక్తం మరుగుతోందని చెప్పారు. కేసీఆర్ ఉద్యమ ఫలితంగానే తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. అంతటి స్థాయి కలిగిన కేసీఆర్‌ను విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదని కొట్టిపారేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు చట్టపరమైన చిక్కులున్నాయని కాంగ్రెస్ సర్కారు సాకులు చెబుతోందనీ, అయితే బీమా, నెట్టంపాడు, సుందిళ్ల, కల్వకుర్తికి ఏమైంది? కల్వకుర్తిలో రెండు మోటార్ల రిపేర్‌కు ఎందుకు నిధులు ఇవ్వడం లేదు? అని ఆమె ప్రశ్నించారు. బీమా, నెట్టంపాడులో సగం సామర్థ్యం మేర కూడా నీళ్లు లేవని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఇన్‌టెక్ సోర్స్‌ను మార్చాలని ఆమె డిమాండ్ చేశారు. 27 వేల ఎకరాలు భూసేకరణ చేసి ఒక్క కాలువ నిర్మించకుండా, డిప్యూటీ సీఎం 12 వేల ఫైళ్లను పెండింగ్‌లో పెట్టుకున్నారని ఆమె దుయ్యబట్టారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి బలమైన ప్రజాశక్తిగా పోటీలో ఉంటుందని కవిత ప్రకటించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న సర్పంచ్ జంగం ఆనంద్.

## ఇండ్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు..



ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తున్న సర్పంచ్ జంగం ఆనంద్




మురికి కాల్వను పరిశీలిస్తున్న సర్పంచ్

నిర్మల్ జిల్లా సారంగాపూర్ జనవరి 2 అమ ృత్ తెలంగాణ సారంగాపూర్ మండలంలోని వైకుంఠాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన సర్పంచ్ జంగం ఆనంద్, ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని ముగించుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే తన ద ృష్టికి తీసుకురావాలని మిగతా ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తానని పూర్తిగా ఇండ్లు లేని నిరుపేదలకే ఈ పథకం వర్తిస్తుందని అరులైన వారి వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఇన్చార్జి మంత్రిని కలిసిన సర్పంచ్ గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి



నిర్మల్ జిల్లా ఇన్చార్జి శ్రీహరి రావు ఆధ్వర్యంలో ఇన్చార్జి మంత్రిని కలిసిన నర్సాపూర్ సర్పంచ్ గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు



గ్రామ పంచాయతి కార్యాలయం
గ్రా&మం : నర్సాపూర్(జి), జిల్లా. నిర్మల్ (తెలంగాణ)
శ్రీ గడ్డం ఇంద్రకరణ్‌రెడ్డి - సర్పంచ్
సెల్: 9381848497

తేది:02-01-2026

To
Sri Jupally Krishna Rao Garu
The Honorable Minister for Tourisam and Culture,
& Dist. Incharge Minister,
Government of Telangana
Respected Sir,

Sub: Request for sanction of funds for reconstruction of Devuni Cheruvu bund at Narsapur (G) Mandal Headquarters, Nirmal District.

-oo0oo-

With due respect, I humbly submit the following for your kind consideration.

Narsapur (G) Mandal Headquarters of Nirmal District has a water body known as Devuni Cheruvu, located adjacent to the forest area. This tank plays a vital role in fulfilling the water needs of wild animals in the nearby forest, supplying water to other chain-link tanks in and around Narsapur (G), improving groundwater levels, and providing irrigation water to the agricultural lands under its ayacut.

However, due to the heavy rains that occurred in July–2025, the bund of Devuni Cheruvu was completely breached. As a result, the tank is unable to retain even a single drop of water at present, causing severe hardship to farmers, villagers, and wildlife.

Therefore, on behalf of the people of our village, I humbly request you to kindly sanction the necessary funds and take immediate steps for the reconstruction of the Devuni Cheruvu bund, which is the backbone of Narsapur (G) Mandal Headquarters.

We sincerely hope that your kind intervention will provide a permanent solution to the long-standing problems of our region.

Yours faithfully,
(Gaddam Indrakaran Reddy)
Sarpanch – Narsapur (G)
President – Narsapur (G)
Mandal Sarpanch Association

నర్సాపూర్ జి గ్రామ సమస్యలపై మంత్రికి వినతి పత్రం ఇచ్చిన ద ృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జనవరి 2 అమ ృత్ తెలంగాణ నర్సాపూర్ జి గ్రామ సర్పంచ్ గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ నిర్మల్ నియోజకవర్గ బాధ్యులు శ్రీహ,రావు సమక్షంలో ఇంచార్జ్ మంత్రి జూపల్లి క ృషా?రావును హైదరాబాద్లోని మంత్రి కార్యాలయంలో కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు 30 పడకల సామాజిక ఆసుపత్రిలో వైద్య సిబ్బందిని నియమించాలని ఇటీవల అధిక వర్షాలకు గండి పడిన దేవుని చెరువు కట్టకు మరమ్మత్తులు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, ఉమామహేశ్వర్, మైనారిటీ నాయకులు ఫారూఖ్ లు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు



కలెక్టర్ అభిలాష అభినవకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు



కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న జర్నలిస్టులు



కలెక్టర్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ హైమద్ గారు



కలెక్టర్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బైంసా అడిషనల్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్,

నిర్మల్ జిల్లా జనవరి 2 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు, నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు నోటు పుస్తకాలు, పూల మొక్కలు, పుష్ప గుచ్చాలను అందించారు. కేకులు కట్ చేశారు. పలు శాఖల, ఉద్యోగ సంఘాలకు చెందిన డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులంతా ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లాను అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచాలని పేర్కొన్నారు. కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, టిఎన్జీవో సంఘ నాయకులు, పలువురు జిల్లా మీడియా ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు



కలెక్టర్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు



జిల్లా ఎస్పీ జానకి షర్మిల గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు



నిర్మల్ జిల్లా డిపిఆర్ఓ విష్ణు గారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది



నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కిషోర్ బాబు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు

నిర్మల్ / జనవరి 2 ( అమ ృత్ తెలంగాణ ) . నూతన సంవత్సర సంబరాలను పురస్కరించుకొని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ను, జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల ని, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ ని, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ ని, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) పైజాన్ అహమ్మద్ ని, అలాగే జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి (డి పి ఆర్ ఓ) విషు? కుమార్, ని అసోసియేషన్ ప్రతినిధులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా అధికారులు జిల్లా ప్రజలకు మరియు విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ ృత్తిపరమైన బాధ్యతల్లో జర్నలిస్టులు మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఈరోల్ల పురుషోత్తం, జిల్లా కార్యదర్శి కేవల్ రాము, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్, బోర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి వూషూ క్రీడా పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



జాతీయస్థాయి క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో కలెక్టర్ అభిలాష అభినవ్




క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులతో సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా జనవరి 2 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో వూషూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన వూషు ఫెడరేషన్ కప్ క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అభినందించారు. విద్యార్థులకు పతకాలను అందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాక్షించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా విద్యార్థులు నర్వాడే రుద్ర, అబ్దుల్ రహ్మాన్, గోరా ఆనన్య లు, డిసెంబర్ 24 నుండి 30వ తేదీ వరకు ఛత్తీస్ గడ్ రాష్ట్రంలో, వూషూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన వూషు ఫెడరేషన్ కప్ క్రీడా పోటీలలో కాంస్య పతకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక..

## కరేగాం గ్రామం నుండి గైని మురళి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు.... అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం గైని మురళి



కరేగాం గైని మురళి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిన సిపిఎం బిజెపి నాయకులు

నిర్మల్ జిల్లా ముధోల్ జనవరి 2 అమ ృత్ తెలంగాణ ముధోల్ మండలం లోని కారేగాం గ్రామం నుండి గైని మురళిలి ఆధ్వర్యంలో సీపీఎం పార్టీ నుండి శుక్రవారం రోజు బైంసా టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే బోస్లె నారాయణ రావు పటేల్, నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముధోల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గంగారెడ్డి, ,సాయన్న, రాము, మల్కన్న, నర్సన్న, గైని రాము, భూమేష్, మహేష్ నర్సన్న గణేష్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ మాజీ ఎంపీపీ భోజరాం పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అతిపెద్ద నగరంగా 'గ్రేటర్' హైదరాబాద్

అమృత్ తెలంగాణ: గ్రేటర్ హైదరాబాద్ నగరం దేశంలోనే అతిపెద్ద నగరంగా అవతరించిందని జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ బృహత్ నగరంగా ఆవిర్భవించిన నేపథ్యంలో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని చెప్పారు. జీహెచ్ఎంసీ నిధుల్లో నుంచి రూ.6 కోట్లతో హుస్సేన్‌సాగర్ సర్ ప్లస్ నాలా మీదుగా నూతనంగా నిర్మించిన 'చిక్కడపల్లి ? దోమలగూడ లింక్ బ్రిడ్జి'ని మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి శుక్రవారం మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఓఆర్ఆర్ లోపల, ఓఆర్ఆర్‌ను ఆనుకుని ఉన్న పురపాలికల విలీనంతో విస్తీర్ణం.. జనాభా పరంగా గ్రేటర్ హైదరాబాద్ నగరం దేశంలోనే అతిపెద్ద నగరంగా అవతరించిందన్నారు. ఇక్కడ జనాభాకు తగ్గట్టు రోడ్లు, డ్రైన్‌లు, వీధి దీపాలు, పార్కులు ఇతరత్రా మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఎం సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. జిలా ఇన్చార్జి మంత్రి గా.. స్థానిక ప్రజా ప్రతినిధులందరినీ సమన్వయం చేసుకుంటూ నగర ప్రజలకు మెరుగైన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి.కర్ణన్ అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, చీఫ్ ఇంజినీర్ భాస్కర్‌రెడ్డి, జోనల్ కమిషనర్ రవి కిరణ్, కార్పొరేటర్‌లు, ఎస్ఈ మోహన్ రెడ్డి, ఈఈ రోహిణి, డీఈఈ రేణుక, ఏఈఈ ప్రశాంత్ పాల్గొన్నారు.

# క్రీడలు, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి పటిష్ట చర్యలు:జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి విద్యార్థుల్లో క్రీడా, సాంస్కృతిక నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం విస్తృతంగా నిధులు వెచ్చించి ప్రోత్సహిస్తున్నదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో, బోథ్ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో పర్యాటక శాఖ స్పాన్సర్‌షిప్‌తో నిర్వహించనున్న క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా, సాంస్కృతిక ప్రతిభను వెలికితీయడం, ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. అందులో భాగంగా బోథ్ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో నిర్వహించనున్న క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు రూ. 25 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులకు అవసరమైన క్రీడా దుస్తులు, షూస్, క్యాప్స్, టీమ్ లోగోలు సిద్ధం చేయాలని, కార్యక్రమ నిర్వహణ ప్రదేశంలో ఎల్.ఈ.డి ప్రొజెక్టర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. పాల్గొనే విద్యార్థులకు నాణ్యమైన భోజన వసతి సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల

అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మట్, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ, జిల్లా పర్యాటక శాఖ అధికారి రవి కుమార్, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు సునీత కుమారి, రాజలింగం, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, డిడి అంబాజీ తదితర వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నార్నూర్ అభివృద్ధికి నిధులు సద్వినియోగం చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి నీతి ఆయోగ్ డేటా ర్యాంకింగ్స్‌లో దేశవ్యాప్తంగా 4వ స్థానం, దక్షిణ భారతదేశంలో 1వ స్థానం సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన నార్నూర్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 1.5 కోట్ల రివార్డ్ గ్రాంట్‌ను సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. నిధుల వినియోగంపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నార్నూర్ సాధించిన ఈ విజయం మొత్తం జిల్లాకే గర్వకారణమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను ప్రజల మౌలిక అవసరాలను తీర్చేలా, తక్షణ ప్రయోజనం కలిగించే అభివృద్ధి పనులకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తాత్కాలిక పనులకు కాకుండా గ్రామానికి దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి పనులను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. విద్య, ఆరోగ్యం, తాగునీటి సరఫరా వంటి రంగాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత ఉండాలని స్పష్టం చేశారు. ఈ నిధులతో చేపట్టే ప్రతి పని ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. అన్ని శాఖల నుండి వచ్చిన ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించి, ఒక సమగ్ర ప్రాజెక్ట్ ప్రణాళికను వెంటనే సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిపాదనలను ప్రభుత్వ ఆమోదం కోసం పంపించనున్నట్లు తెలిపారు. ఆమోదం లభించిన వెంటనే పనులను ప్రారంభించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు

# భూమి పత్రాలు నకిలీ చేసి అక్రమంగా స్థలం ఆక్రమించేందుకు యత్నించిన వ్యక్తి అరెస్ట్ : మావల సీఐ కర్ర స్వామి

## ఫోర్జరీ పత్రాలను సృష్టించిన నిందితుడు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మావల పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ భూమి పత్రాలను నకిలీ చేసి, మహిళకు కేటాయించిన నివాస స్థలాన్ని అక్రమంగా ఆక్రమించేందుకు యత్నించిన వ్యక్తిని మావల పోలీసులు అరెస్ట్ చేసినట్లు మావల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కర్ర స్వామి తెలిపారు. భుక్తాపూర్ కి చెందిన పోలవేని గంగుబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడింది. ఫిర్యాదుదారికి 2013 సంవత్సరంలో ఆదిలాబాద్ తహసీల్దార్ ద్వారా మావల గ్రామ పరిధిలోని సర్వే నం. 170 లో ప్లాట్ నం. 1226 చట్టబద్ధంగా కేటాయించబడింది. ఆమె బేస్‌మెంట్ స్థాయి వరకు నిర్మాణం చేపట్టిన అనంతరం, నిందితుడు రాళ్లబండి సృజన్ (28) అనే వ్యక్తి అక్రమంగా స్థలంలోకి ప్రవేశించి నిర్మాణాన్ని ధ్వంసం చేసి, నకిలీ పట్టా పత్రాలతో తనదేనని చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితుడు 31-03-2013 తేదీతో వెనుకబడిన (బ్యాక్‌డేటెడ్) నకిలీ పత్రాలు చూపిస్తూ ఫిర్యాదుదారిని బెదిరించినట్లు దర్యాప్తులో తేలింది. ఆర్టీఐ ద్వారా పరిశీలించగా, ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఆ స్థలం పూర్తిగా ఫిర్యాదుదారికే కేటాయించబడినట్లు నిర్ధారణ అయింది. విచారణ అనంతరం మావల సీఐ కర్ర స్వామి ఆధ్వర్యంలో 02-01-2026 న నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది. అతనిపై ఐపీసీ సెక్షన్లు 420 (మోసం), 467, 468 (నకిలీ పత్రాల తయారీ), 447 (అక్రమ ప్రవేశం) కింద కేసు నమోదు చేయబడింది. నకిలీ పత్రాల తయారీలో పాత్ర ఉన్నట్లు అనుమానిస్తున్న ఓ రిటైర్డ్ తహసీల్దార్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని తెలిపారు.

ప్రజలకు సూచనలు : భూమి పత్రాలపై అనుమానం ఉంటే తప్పనిసరిగా ఆర్టీఐ ద్వారా తహసీల్దార్ కార్యాలయంలో పరిశీలించాలి. కేటాయించిన స్థలాలను తరచుగా సందర్శిస్తూ భౌతిక స్వాధీనాన్ని నిర్ధారించుకోవాలి. వెనుకబడిన తేదీలతో చూపించే పత్రాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. అక్రమ ప్రవేశాలు, బెదిరింపులు




ఎదురైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. భూ ఆక్రమణలు, నకిలీ పత్రాల తయారీ వంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని మావల సీఐ కర్ర స్వామి హెచ్చరించారు.

# జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి




నూతన సంవత్సర శుభాకాంక్షలు కలెక్టర్ కు తెలియజేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నూతన సంవత్సరం 2026 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారికి పుష్పగుచ్ఛమ్ అందజేసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో

సీనియర్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, అట్ల గోవర్ధన్ రెడ్డి,రెండ్ల రాజన్న, రావుల ప్రవీణ్,యువజన కాంగ్రెస్ జిల్ ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు వేముల, రంజిత్ రెడ్డి, అలీం, బుక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద కారు డీకొని వ్యక్తి మృతి.

కోరుట్ల రూరల్ అమృత్ తెలంగాణ జనవరి 02: కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ ఎక్స్ రోడ్ వద్ద కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు బుగ్గారపు వెంకటరాజం (58) మృతి చెందినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. మేడిపెల్లి మండలం దమ్మన్నపేటకు చెందిన వెంకటరాజం కోరుట్ల నుండి తన స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళుతుండగా, ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటరాజం అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలవడంతో వారిని



జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మూడు విడిసిలపై కేసులు నమోదు - ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.

**కుచులాపూర్, సాయిలింగి, పల్లిబి గ్రామాల వీడిసి సభ్యులపై తలమడుగు పోలీస్ స్టేషన్లో కేసులు.**

**కుచులాపూర్ లో 4.6 లక్షలు, సాయి లింగి లో 1.6 లక్షలు, పల్లి బి లో 2.4 లక్షలు డిమాండ్ చేసిన విడిసి సభ్యులు.**

**కుచులాపూర్ గ్రామం వీడీసీ సభ్యులు ముగ్గురిపై కేసు, ఇద్దరి అరెస్ట్**

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ విడిసిల ఏర్పాటు చేసి చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు రూరల్ సర్కిల్ పరిధిలోని తలమడుగు పోలీస్ స్టేషన్ నందు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న మూడు గ్రామాల వీడిసిలపై మూడు కేసులను నమోదు చేస్తున్నట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. తలమడుగు మండలం కుచులాపూర్ గ్రామం నందు బెల్ట్ షాపు ను వేలం ద్వారా 4,60,000/- పాడి అందులో 30,000 వసూలు చేసి మిగతా డబ్బులకై బెల్ట్ షాపు యజమానిని బెదిరించగా బెల్ట్ షాపు యజమాని ఫిర్యాదు మేరకు వీడిసి నిర్వాహకులైనా ఎన్ శ్రీనివాస్ దారట్ల జనార్ధన్ లను అరెస్టు చేయడం జరిగిందని గంగారెడ్డి అనే వ్యక్తి పరారీలో ఉన్నట్టు తెలిపారు. సాయిలింగి గ్రామం నందు బెల్ట్ షాపు నిర్వాహకుని ఒక లక్ష 60 వేల రూపాయలకు వీడిసి సభ్యులు దౌర్జన్యానికి పాల్పడగా ముగ్గురిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పల్లి బి గ్రామం నందు దేవాలయ నిర్మాణానికి బెల్టు షాపు యజమాని వద్ద 2,40,000 వీడిసి సభ్యులు వేలంపాట నిర్వహిచి అందులో 1,20,000 వసూలు చేసి మిగిలిన వాటికై బెల్ట్ షాపు యజమానిని బెదిరించగా అతని ఫిర్యాదు మేరకు వీడీసీ సభ్యులపై కేసు నమోదు అయిందని తెలిపారు. గ్రామ అభివృధి పేరుతో వేలం పాట లు



నిర్వహిస్తున్న విడిసి నిర్వాహకులపై, వీడీసీల ద్వారా డబ్బులు వసూలు చేసే వారిపై, గ్రామాలలో బెల్ట్ షాపులు, ఇసుక తరలింపు,తాడి షాప్స్, ఆలయ నిర్మాణానికి డబ్బులు వసూలు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కె ఫణిదర్, తలమడుగు ఎస్ఐ డి రాధిక సిబ్బంది పాల్గొన్నారు


# వి. వి. రావుపేట్ గల్ఫ్ సంఘం క్యాలెండరు ఆవిష్కరణ




మల్లాపూర్ అమృత్ తెలంగాణ జనవరి 02: మండలం వేంపల్లి వెంకట్రావుపేట్ గ్రామస్తులు శుక్రవారం 200 మందితో కలిసి గల్ఫ్ క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. వి. వి రావుపేట్ గల్ఫ్ సభ్యులు ఈ విషయాన్ని తెలిపారు. అనంతరం నాయకులు గల్ఫ్ సమస్యలు, అభివృద్ధిలో తాము ఎప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలలో గల్ఫ్ కార్మికులందరూ భాగస్వామ్యం కావాలని ఆశిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వీరి కృషి వల్ల గల్ఫ్ కార్మిక కుటుంబాలకు ఎంతో మందికి సహాయం అందిందని తెలిపారు.

# మల్లాపూర్ బీఆర్ఎస్ ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలిగా నందిని యాదవ్.

మల్లాపూర్ అమృత్ తెలంగాణ జనవరి 02: జగిత్యాల జిల్లా, మల్లాపూర్ మండలంలో బీఆర్ఎస్ ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలిగా రేగుంట గ్రామ ఉపసర్పంచ్ గనవేని నందిని-మల్లేష్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉపసర్పంచులు సమిష్టిగా సమావేశమై తీర్మానం చేశారు. ఫోరం ఉపాధ్యక్షుడిగా మద్దేలా నర్సయ్య, పనాస వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా జగ్గుల గంగాధర్‌ను ఎంపిక చేశారు. నూతన కమిటీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.



# జగిత్యాల జిల్లా ఎడ్యుకేషనల్ హబ్.

## గాంధీ నగర్ స్కూల్ భవన్ నిర్మాణానికి 40 లక్షలు మంజూరు చేయించి,నిర్మాణాన్ని పరిశీలించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి





జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి 02: పట్టణంలోని గాంధీనగర్ పాఠశాల భవన నిర్మాణ పనులను మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులతో ఫోన్లో మాట్లాడారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా తరగతి గదులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు.బాల బాలికలకు మూత్రశాలలు నిర్మించాలని సూచించారు.పాఠశాలలో మూత్రశాలలు పూర్తి చేయాలనీ, ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.అనంతరం పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు.ఒక్కో తరగతి గదిని సందర్శించారు. విద్యార్థి దగ్గరికి వెళ్లి విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడుతూ విద్యార్థుల నోట్ బుక్కు పరిశీలించారు.విద్యార్థుల నోట్స్ , మార్కులు పరిశీలించారు. యూనిట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించడం పై హర్షం వ్యక్తం చేస్తూ,విద్యార్థులను అభినందించారు.విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలని అన్నారు.మధ్యాహ్న భోజనం పెడుతున్నారా ఎక్కడ వంట చేస్తున్నారు అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ విద్యా అన్నింటికీ మూలం విద్యా ఉపాధి కల్పనకు ఆధారం బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారనీ, ఆడపిల్లలు అన్నింటినీ అర్థం చేసుకుంటరని అన్నారు. స్థలం కొనుగోలు చేసి, గాంధీ నగర్ పాఠశాల ఏర్పాటుచేసినం.రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా జగిత్యాలలో ప్రభుత్వ పాఠశాలలను నూరుశాతం స్వంత భవనాల్లో నిర్మించాం.పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య తరగతుల వారీగా ఎంత మంది ఉన్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం తరగతులు నిర్వహిస్తున్న భవనం పై మరో అంతస్తు నిర్మాణం కోసం, ప్రతిపాదనలు ఇవ్వాలని ఏఈ కి సూచించారు.ఈ వేసవిలో పాఠశాల భవనం పై అంతస్తు కూడా పూర్తి చేయిస్తామని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.నిరుపేద వర్గాలకు విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని, అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించాలనే లక్ష్యంతో యూ పీ ఏ ఛైర్పర్సన్ సోనియా గాంధీ, ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ విద్యా చట్టాన్నీ ప్రవేశపెట్టారని అన్నారు.గాంధీ నగర్ తో ప్రత్యేక అనుబంధం ఉంది గదుల కొరతతో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది.గాంధీ నగర్ పాఠశాల ఆవరణలో 40 లక్షలతో అదనపు గదులు భవన నిర్మాణం చేపట్టినం.టాయిలెట్స్ నిర్మాణం పూర్తి చేసేలా కృషి చేస్తున్నా అన్నారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో విద్యార్థుల పట్ల బాధ్యతాయుతంగా మెదలాలి

### జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్




జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి 02: వసతి గృహాల్లో విద్యార్థుల పట్ల బాధ్యతాయుతంగా మెదలాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో షెడ్యూల్డ్ కులాల వసతి గృహ ఒప్పంద పొరుగు సేవల ఉద్యోగుల సంఘం 2026 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహాల్లో పారదర్శకంగా విధులు నిర్వర్తించి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల వసతి గృహ ఒప్పంద పొరుగు సేవల ఉద్యోగుల సంఘం నాయకులు రాహుల్, శ్రీకాంత్, కొమురయ్య, లక్ష్మణ్, నరేష్, స్వప్న, లలిత తదితరులు పాల్గొన్నారు.

## వేంపేట్ పంచాయతీ కార్యదర్శి కి సన్మానం.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 02: వేంపేట్ గ్రామ పంచాయితీకి నూతన పంచాయతీ కార్యదర్శిగా నియమితమైన పాకాల రాజు ని వేంపేట్ గ్రామపంచాయితీలో సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి,వార్డు మెంబర్లు చంద్రాచారి దశకంఠ రాజు,నలిమెల అంజిరెడ్డి, గోరుమంతుల రఘు లు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో A.N.M సువర్ణ,డాక్టర్ నాగార్జున,ఆశావర్కర్లు పద్మ, దీప,లక్ష్మి,సంజీవ, రైతులు నల్ల ప్రభాకర్ రెడ్డి,ముస్కు శేఖర్ రెడ్డి,గడ్డం శేఖర్,ఎలాల మహేష్,పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

# ఎద అందాలతో రామ్ చరణ్ హీరోయిన్ రచ్చ




బాలీవుడ్ నటి ఈషా గుప్తా గ్లామర్ సెన్సేషన్ గా మారిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో హాట్ అండ్ బోల్డ్ అందాలను వడ్డిస్తూ క్రేజ్ సంపాదించుకుంది. నటిగానే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూ కేరాఫ్ అడ్రస్ గా మారింది ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ తేజ్ నటించిన వినయ విధేయ రామ చిత్రంలో స్పెషల్ అపియరెన్స్ తో ఈ భామ తెలుగు ఆడియెన్స్ ను అలరించింది. ఈ స్పెషల్ సాంగ్ లో ఈషా అందాల బోరతకు కుర్రకారు ఫిదా అయ్యారు. నిజం చెప్పాలంటే ఈ హార్ట్ పాప గ్లామర్ షో చూస్తే తట్టుకోవడం కష్టమే. అందాలను విందు చేయడంలో ఈషా స్టైలే వేరు. న్యూడ్ గా కనపడటం ఈషాకు కొత్తేమీ కాదు. టూ పీస్..బికినీ.. అర్ధనగ్న- నగ్న పోజులు అంటూ ఎప్పటికప్పుడూ హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే తాజాగా ఈ భామ తన కొత్త గ్లామర్ పిక్స్ ను అభిమానులతో పంచుకుంది. బ్లాక్ అండ్ వైట్ కలర్ ఫొటోస్ ను షేర్ చేసింది. ఇందులో ఈషా బ్లాక్ డ్రెస్ లో కనువిందు చేసింది. క్లీవేజ్ షో ట్రీట్ ఇచ్చింది. ఉప్పొంగే ఎద అందాలను చూపిస్తూ యూత్ కు ఈ చలికాలంలో వేడి పుట్టించింది. వారి హృదయాలను పిండేసింది. ఇక ఈ ఫొటోస్ కు స్టార్ డస్ట్ నైట్స్ అంటూ క్యాప్షన్ జొడించింది. ఇంకా ఆ నడుము సొగసు చూపిస్తున్న విధానం మైండ్ బ్లోయింగ్. అలా తన క్లీవేజ్ అందాలతో కుర్రకారుని మరోసారి కట్టిపడేసింది. ఇక ఇది చూసిన నెటిజన్స్ ఆగుతారా... ఆమె కామెంట్ బాక్స్ లో ఫైర్ గుర్తులతో నింపేశారు. కొంత మంది హర్ట్ ల వర్షం కురిపించారు. ఇక మరికొంత మంది సూపర్ గా సెక్సీగా ఉన్నారు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ ముద్దుగుమ్మ కెరియర్ విషయానికొస్తే.. మోడల్ గా స్టార్ట్ చేసి ప్రస్తుతం బాలీవుడ్ హీరోయిన్ గా కెరీర్లో రాణించడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే ప్రస్తుతం సరైన సినిమాలు లేక ఒకటి రెండు చిత్రాల్లో నటిస్తోందిగానీ.. గతంలో వరుస హిందీ చిత్రాల్లో నటించి కుర్రకారును తనవైపు తిప్పుకుంది. సినిమాలే కాకుండా ఈషా టీవీషోల్లోనూ పాల్గొంటుంది. అలాగే వెబ్ సిరీస్ లలోనూ నటిస్తోంది. 2020 రిజెక్ట్ ఎక్స్ వెబ్ సిరీస్ లోకి అడుగుపెట్టింది.

# వారం గ్యాప్‌లో ఆమె జాతకం తేలిపోనుంది!



టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ్, కన్నడంలో ఎక్కువ సినిమాలు చేసిన ముద్దుగుమ్మగా నిలిచింది. రెజీనా టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది. పలువురు టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోలతో సినిమాల్లో నటించింది. కానీ స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం ఈ అమ్మడికి దక్కలేదు. దాంతో స్టార్ హీరోయిన్ ఇమేజ్ సొంతం చేసుకోకుండానే టాలీవుడ్‌లో మీడియం రేంజ్ హీరోయిన్‌గా నిలిచింది. స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కకున్నా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతుంది. 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్? ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతుంది. రెజీనా రెండు మూడు హిందీ సినిమాలు చేసినప్పటికీ పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. సౌత్ సినిమాల్లో ఇప్పటికే ఒక స్థాయిలో గుర్తింపు ఉన్న ఈ అమ్మడు బాలీవుడ్‌లో మరోసారి గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తుంది. రెజీనా త్వరలో రెండు హిందీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ నటుడు సన్నీ డియోల్ నటించిన 'జాట్' సినిమా విడుదలకు సిద్ధం అయింది. ఆ సినిమాలో రెజీనా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఏప్రిల్ 24న జాట్ సినిమా బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో రెజీనా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. పాసయినట్లేనా.. జాట్ సినిమాతో పాటు రెజీనా హిందీలో మరో పెద్ద హీరోతో కలిసి నటించింది. సూపర్ హిట్ అయిన కేసరి సినిమా ఫ్రాంచైజీలో రాబోతున్న అక్షయ్ కుమార్ 'కేసరి చాప్టర్ 2' సినిమాలో రెజీనా నటించిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు చిత్ర యూనిట్ సభ్యులు ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. కానీ రెజీనా పాత్రను సస్పెన్స్‌గా ఉంచుతున్నారని తెలుస్తోంది. స్వతంత్ర్య ఉద్యమ సమయంలో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత బాధితుల కోసం పోరాడిన న్యాయవాది, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సి శంకరన్ నాయర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. సి శంకరన్ నాయర్ భార్య పాత్రలో రెజీనా కనిపించబోతుంది అనే వార్తలు వచ్చాయి. కేసరి 2 సినిమాను ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరిగాయి.

## 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్?



సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి' ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది. వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ.39.28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ.160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది.




## తమిళ్ పీరియాడిక్ డ్రామాలో మృణాల్ కు క్రేజీ ఆఫర్!



దుల్కర్ సల్మాన్ తో హను రాఘవపూడి తెరకెక్కించిన ఎపిక్ లవ్ స్టోరీ 'సీతారామం'. 'యుద్ధం తో రాసిన ప్రేమకథ' అనే క్యాప్షన్ తో విడుదలైన ఈ మూవీ సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసల్ని సైతం సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టింది. ఈ మూవీతో టాలీవుడ్ కు పరిచయమైన బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ సీత పాత్రలో ఒదిగిపోయి నటించిన తీరు ప్రతీ ఒక్కరి హృదయాన్ని స్పృశించింది. దీంతో టాలీవుడ్ ప్రేక్షకుల హృదయాల్లో మృణాల్ సీతగా మారిపోయింది. ఈ మూవీ తరువాత భారీ క్రేజ్ ని దక్కించుకున్న మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్న మూవీలో నటిస్తోంది. సెలెక్టివ్ గా సినిమాలు చేస్తూ తన ప్రత్యేకతని చాటుకుంటున్న ఈ మరాఠీ సోయగం తాజాగా తమిళంలో తెరకెక్కుతున్న క్రేజీ పాన్ ఇండియా మూవీలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది. టీవీ సీరియల్స్ తో నటిగా కెరీర్ ప్రారంభించిన మృణాల్ హీరోయిన్ గా భిన్నమైన పాత్రల్లో మాత్రమే నటించాలని కోరుకుంటోందట. అందులో భాగంగానే విభిన్నమైన పాత్రలకు కథలకు మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే తమిళ హీరో సూర్యతో 'సిరుత్తై' శివ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో పీరియాడిక్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్న మూవీకి మృణాల్ ఠాకూర్ తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. స్టూడియో గ్రీన్ యువీ క్రియేషన్స్ బ్యానర్ పై కె.ఇ. జ్ఞానవేల్ రాజా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ మూవీలో హీరోయిన్ గా బాలీవుడ్ బ్యూటీ దిషా పటాని నటిస్తోంది. అయితే మరో కీలక పాత్రలో మృణాల్ ఠాకూర్ ని ఎంపిక చేసుకున్నారట. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లకు సంబంధించిన కీలక ఘట్టాల్లో మృణాల్ కీలకంగా కనిపించనుందని తెలుస్తోంది. రీసెంట్ గా దర్శకుడు శివ చెప్పిన స్టోరీ నచ్చడంతో మృణాల్ ఈ ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఫిబ్రవరి నుంచి ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్ లో మృణాల్ సెట్ లోకి ఎంటర్ కానున్నట్టుగా తెలిసింది. దేవి శ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి వెట్రి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. హీరో సూర్య ఈ మూవీలో విభిన్నమైన గెటప్ లలో కనిపించి అబ్బుర పరచనున్నాడని తెలిసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com